

# అల్లరి


ALLARI



## రంగులేయండి



చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.



## మంచిమాట




చేసిన పొరపాటుకు చింతించే బదులు మళ్లీ ఆ తప్పు చేయకుండా జాగ్రత్తపడటం ఉత్తమం.

# గంధం బొగ్గులు

**కన్నడ కథ**

**ఒక** ఊర్లె ఒక పెద్ద యాపారి ఉండెటోడు. యాపారంల బాగ పైసలు సంపాయించిండు. ఆయినెకు ఒక్కడే కొడుకు. మంచోడే గానీ.. ఆనికి యాపకాయంత ఎర్రి.. పితుకంత పిస! ఆళ్ల నాయిన జేసే యాపారం జూసి.. నవ్వుకుంట ఉండెటోడు. 'మా నాయిన పాతకాలం మనిషి! పైసలు ఉన్నగనీ నాలెక్క తెల్విలేదు!' అనుకునెటోడు. ఎట్లనన్న తన తెల్విని ఆళ్ల నాయినకు జూయించాలె అనుకున్నడు. ఒకనాడు.. ''ఈసారి నేనే సంతలకు వోయి.. యాపారం జేసుకత్త!'' అని ఆళ్ల నాయితోని జెప్పిండు. పెద్దాయినె అద్దన్నా.. ఈడు మంకుపట్టు వట్టిండు. చేసేది లేక.. ''గట్లనే!'' అన్నడు ఆ పెద్ద యాపారి. దాంతోని బండ్లమీద బట్టలు, తీరొక్క వస్తువులు, గంధం శెక్కలు ఎత్తిపిచ్చుకొని, బైలెల్లిండు ఈ బుడ్డ యాపారి. అట్ల ఊరూరూ సంతలు దిరుక్కుంట అన్ని వస్తువులను అమ్మవట్టిండు. ఆఖరుకు అన్ని అమ్ముడు వోయినయి గనీ.. ఒక్క గంధం శెక్కల బండి మిగిలింది. అంతట్లకే ఈళ్లు వోయిన సంతల.. ఒకాయినె బొగ్గులు అమ్ముడు జూశిండు మన యాపారి. ఎంటనే ఇకమతు దోసి.. ఆయిన్ని గంధం శెక్కలను గాలవెట్టి బొగ్గులు జేసిండు. ఒక్క దినంలనే గా బొగ్గులన్నిటినీ అమ్మిండు. ఈ కతంత జూసినోళ్లు నవ్వుతుంటె.. 'నా ఇకమతు జూసి నవ్వుతుండ్లు!' అనుకుంట ఆడు ఖుషీఖుషీగ ఇంటి మొకాన మల్లిండు.



## చెప్పుకోండి

- చిక్కటి అడవిలో.. చక్కటి రహదారి? **- పాపిట**
- ఇంట్లో మొగ్గ, వీధిలో పువ్వు? **- గొడుగు**
- కళ్లు లేకపోయినా ఏడుస్తుంది. కాళ్లు లేకపోయినా నడుస్తుంది? **- మేఘం**

## మీకు తెలుసా?



రసమో, చారో.. చాలా రుచిగా ఉన్నప్పుడు కొందరు 'సుర్ సుర్' అని చప్పుడు చేస్తూ, జుర్రుకొని మరీ తింటారు. మన దగ్గర నలుగురిలో ఇలా చేస్తే.. ఎబ్బెట్టుగా చూస్తారు. కానీ, జపాన్‌లో జరిగే విందుల్లో ఇలా చేస్తే.. దాన్ని ఓ గొప్ప ప్రశంసగా భావిస్తారట.



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

L A K C E R B Y R B

## పద్యం - జ్ఞానం



**తనపై దయ నూల్కొనఁగను**
**గొన నేతెంచినను శీల గురుమతులను వం**
**దనముగఁ బూజింపం దగు**
**మన మలరగ నిదియ విబుధ మతము కుమారా!**

**తాత్పర్యం :** మీ పట్ల దయతో ప్రవర్తించే వారికి నమస్కరించాలి. తగురీతి గౌరవించాలి. అవతలి వారి మనసు సంతోషపడేలా నడుచుకోవాలి. బుద్ధిమంతుల పనే అది.